క్లుప్తంగా

ప్రారంభమైన నాగావళి నదీ హారతులు



నాగావళి నదిలో దీపాలు విడిచి పెడుతున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా వద్దగల కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆధ్వర్యంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా నాగావళి నదీ మాతృకా హారతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. నెలరోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అర్చకులు బూరాడ వంశీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో 16 హారతులను ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు లోకనాథం, నందికేశ్వరరావు, మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: వ్యాయామంతోనే ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్యుడు తమ్మినేని వేణుగోపాల్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్లలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మధుమేహ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసిమందులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవ భూషణరావు, సెక్రటరీ రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణికంఠ, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, గుత్తు చిన్నారావు, చరణ్ పాల్గొన్నారు.

కులగణనకు పైలట్ ప్రాజెక్టుగా 'రామచంద్రాపురం'

● నేటి నుంచి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధికారులకు శిక్షణ



రామచంద్రాపురం సచివాలయ భవనం

గార: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనకు తొలిదశలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు పంచాయతీల్లో నిర్వహించనున్నారు. దీంట్లో భాగంగా గార మండలం రామచంద్రాపురం పంచాయతీని ఎంపిక చేశారు. బుధవారం నుంచి మండలస్థాయి అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటికే వలంటీర్లకు ప్రత్యేక యాప్ అప్పగించారు.

కోటేశ్వరస్వామి సన్నిధిలో విజిలెన్స్ ఎస్పీ దంపతులు



విజిలెన్స్ ఎస్పీ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామిని జిల్లా విజిలెన్స్ ఎస్పీ సురేష్‌బాబు దంపతులు మంగళవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి ఎస్పీ దంపతులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేయించి మాహాదాశీర్వచనం పలికారు.

ఒడిశాలో 150 యూనిట్ల రక్తదానం



నెహ్రూ యువకేంద్రంలో రక్తదానం చేస్తున్న యువకులు

శ్రీకాకుళం కల్చరల్: ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా గుణుపూర్ గైట్ యూనివర్సిటీ నిర్వహించిన రక్తదాన శిబిరంలో 150 యూనిట్ల రక్తదానం చేసినట్లు రెడ్‌క్రాస్ ప్రతినిధులు తెలిపారు. శ్రీకాకుళం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.వి.జగన్నాథరావు పాల్గొన్నారు. అలాగే శ్రీకాకుళం పట్టణంలోని నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 21 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో కేంద్రం అధికారి ఉజ్వల్, రెడ్‌క్రాస్ సభ్యులు పి.శ్రీకాంత్, చిన్మయరావు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఎచ్చెర్ల, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.
– సాక్షి నెట్‌వర్క్



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల: కేకే నాయుడుపేటలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



జి.సిగడాం: గంగువారి సిగడాంలో వేషధారణల్లో చిన్నారులు



రణస్థలం: భారతమాత వేషధారణలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు



ఎచ్చెర్ల: ధర్మవరం పాఠశాలలో నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలో ఉన్న ఎంజేపీ ఏపీబీసీడబ్ల్యూఆర్ స్కూల్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల ప్రతినిధులు



శ్రీకాకుళం: బాలల దినోత్సవంలో రిమ్స్‌లో నర్సింగ్ విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో నెహ్రూ విగ్రహానికినివాళులు అర్పిస్తున్న మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పాగిరి సుగుణాకరరావు




శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడి నాగభూషణరావు, నాయకులు



శ్రీకాకుళం పాతబస్టాండ్: నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న న్యాయవాదులు



శ్రీకాకుళం: పాత హౌసింగ్ బోర్డు కాలనీలోని అక్స్‌ఫర్డ్ స్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక



గార: జొన్నలపాడు పాఠశాలలో బాలల దినోత్సవం



శ్రీకాకుళం కల్చరల్: పీఎన్ కాలనీ మెహెర్ విద్యావిహార్ చిన్నారులతో విశ్రాంత జాయింట్ కలెక్టర్ రజనీకాంతరరావు



శ్రీకాకుళం కల్చరల్: ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



శ్రీకాకుళం రూరల్: పాత్రునివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ జీవిత చరిత్రను వివరిస్తున్న ఉపాధ్యాయులు

భవిష్యత్ బాగుండాలంటే...సీఎం జగనే కావాలి

రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎచ్చెర్ల, శ్రీకాకుళం నియోజకవర్గాల్లోని పలు గ్రామ సచివాలయాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు అవసరమో వివరించారు. ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన లబ్ధి తెలియజేశారు. మరోసారి జగన్‌కు మద్దతివ్వాలని కోరారు.
– సాక్షి నెట్‌వర్క్



జి.సిగడాం: ఆనందపురంలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: అరిణాం అక్కివలసలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల/లావేరు: తాళ్లవలసలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గార: బూరవెల్లిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి



తండేవలసలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు తదితరులు

సత్యసాయి జన్మదిన వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం



గవర్నర్‌కు ఆహ్వానం పలుకుతున్న సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను మంగళవారం ఆహ్వానించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు తెలిపారు. గవర్నర్‌కు ఆహ్వానించేందుకు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్యాంప్రసాద్, గ్లోబల్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌జి.చలం పాల్గొన్నారని తెలిపారు.

'ప్రజా ప్రతినిధులు సహకరించాలి'

రణస్థలం: ఎటువంటి అభ్యంతరాలు లేకుండా పోలింగ్ బూత్‌ల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు ఆస్పత్రిలో ఓపీ సేవలు పెరిగాయన్నారు. ఆస్పత్రిలో అన్నిరకాల సదుపాయాలు కల్పించడంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయని తెలియజేశారు. అలాగే 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఆస్పత్రికి 3 ఫేజ్ విద్యుత్ సదుపాయం, రహదారి నిర్మాణం, ఎక్స్ రే గది నిర్మాణం వంటి అభివృద్ధి పనులు త్వరలో చర్యలు చేపడతామని తెలియజేశారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ఎం.వి.ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించడంలో రణస్థలం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ సహకారంతో ఇటీవల ఆస్పత్రికి ఆక్సిజన్ ప్లాంట్, ఆపరేషన్ థియేటర్‌లో ఖరీదైన చికిత్స పరికరాలు, ఇతర సామాగ్రి సమకూర్చడం జరిగిందన్నారు. అనంతరం 2023–24లో ఆస్పత్రి నిర్వహణ ఖర్చులు, పెట్టుబడుల బడ్జెట్‌ను కమిటీ సభ్యులు ఆమోదించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, రాయపురెడ్డి భుజంగరావు, గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసు, కలిశెట్టి కన్నంనాయుడు, గురాన మానస, చినరామినాయుడు, పిప్పళ్ల వెంకటేష్, కంబాపు రామిరెడ్డి, పచ్చిగుళ్ల సాయిరాం, పిన్నింటి లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వపు విలువలు సామాజిక బాధ్యత



బహుమతులు అందుకున్న విద్యార్థులతో డీఈవో వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: మానవత్వపు విలువలతో బతకడం కూడా సామాజిక బాధ్యత కిందకే వస్తుందని డీఈవో కె.వెంకటేశ్వరరావు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎన్ కాలనీలోని సాయి విద్యామందిర్ పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు సేకరించిన 71,267 రూపాయలను డీఈవో వెంకటేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం బూరగాపు లక్ష్మణరావు చేతుల మీదుగా రాగనేత్ర బ్లైండ్ డిజెబుల్డ్ సొసైటీ విశాఖపట్నం సెక్రటరీ ఈశ్వరరావుకు మంగళవారం అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ సెక్రెటరీ సీపాన లక్ష్మి, విశ్రాంత హెచ్‌ఎం పైడి పాండురంగారావు, కోటేశ్వరరావు, తవిటిరాజు, క్యాంపస్ ఇన్‌చార్జి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

అక్షరమే ఆయుధం

● మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్య చంద్రరావు
● కళాశాలలో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



శ్రీకాకుళం అర్బన్: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: లైబ్రేరియన్ పితామహుడు రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, పీఎల్పీ భారతి తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలకు పూజలు చేశారు. అంతకుముందు లైబ్రేరియస్ సైన్స్ పితామహుడు ఎస్.ఆర్.రంగనాధన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.ఆదిలక్ష్మి, ఐ.హేమపద్మజ, వై.ప్రశాంతి పాల్గొన్నారు.

బలగలో..

శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన్ ఆధ్వర్యంలో ముందుగా సరస్వతిదేవి, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి మొదటిరోజు కార్యక్రమాలు ప్రారంభించారు.

ఆధునిక దేవాలయాలు

గార: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, విద్యార్థుల భవిష్యత్‌కు సోపానాలని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. గార మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. శ్రీకూర్మం శాఖా గ్రంథాలయంలో కూడా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి గ్రంథాలయ అధికారి ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.

జి.సిగడాం: గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన వీలవుతుందని జి.సిగడాం గ్రామ సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ మహోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ గౌరీ, రమణ, గ్రంథాలయ అధికారి సీహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల/లావేరు: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మురళీ కృష్ణ తెలిపారు. లావేరు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గార గ్రంథాలయంలో ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల: మాట్లాడుతున్న ఎంఈవో మురళీకృష్ణ



జి.సిగడాం: జ్యోతిని వెలిగిస్తున్న దృశ్యం

కరోనా సమయంలోనూ ఆగని సంక్షేమం

● వైఎస్సార్‌సీపీ యువనేత రామ్‌మనోహర్‌నాయుడు



ఏపీహెచ్‌బీ కాలనీలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కరోనా వంటి విపత్తు వచ్చి ప్రభుత్వ ఆదాయ వనరులన్నీ మూసుకుపోయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. బలగ 48వ డివిజన్ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం, ఏపీహెచ్‌బీ కాలనీ, దండివీధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఏపీహెచ్‌బికాలనీ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, కర్నేన పద్మ, హరి, డాక్టర్ శ్రీనివాసపట్నాయక్, కర్రి రంగాజీదేవ్, టంకాల బాలకృష్ణ, అంధవరపు సంతోష్ పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయాలి



రణస్థలం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెంలో ఈనెల 27న జరగనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కృష్ణాపురం, ఎర్రవరం, తెప్పలవలస గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెద రామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: ఈనెల 27న చిలకపాలెంలో నిర్వహించనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఆనందపురం గ్రామంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు.